విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.17.12.2018.

# గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ దగ్గర గొడవ చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన **క్రైం.నెం.206/2018 సెక్షన్ 353, 427 ఐ.పి.సి. మరియు సెక్షన్ 3 ఆఫ్ పి.డి.పి.పి యాక్ట్ 1984** కేసులో నిందితుడైన తమిళనాడుకు చెందిన మురిగేష్ కుప్పన్ దేవర(30)పై ది.17.12.2018న 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ నందు ది13.08.2018న 12.45 గంటలకు డి.యాకోబ్ పోలీస్‌స్టేషన్ సెంట్రిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో పై నిందితుడు మద్యం సేవించి స్టేషన్‌కు వచ్చి తనకు ఒక వ్యక్తి డబ్బులు ఇవ్వాలి అని స్టేషన్ వద్ద కేకలు వేసి గొడవ చేస్తుండగా సెంట్రి గొడవ చెయ్యవద్దనందుకు ప్రక్కనే ఉన్నటువంటి రాళ్ళతో స్టేషన్‌పై దాడిచేసి గొడవ చెయ్యడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదంపై స్టేషన్ సెంట్రి డి.యాకోబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ రామ్‌కుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన తమిళనాడుకు చెందిన మురిగేష్ కుప్పన్ దేవర(30)పై, ది.17.12.2012న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకులో నిందితుడైన తమిళనాడుకు చెందిన మురిగేష్ కుప్పన్ దేవర(30)పై న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు ది.17.12.18న నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---